


జూలై నెల తాజా సంచికలో వేటూరి సుందరరామ్మూర్తి గారి 'శ్రీకాకుళే మహాక్షేత్రే' వ్యాసంలో చివర్న ఉదహరించిన పద్యం -

శ్రీకాకుళే మహాక్షేత్రే
గుండేరే మహానదీ
ఈతముల్లే ప్రాణహాని
అంకినీడే అధోగతి

చూశాక ఓ సినీ సంగతి గుర్తొచ్చింది. ఈ పద్యం ఆధారంగా వేటూరి గారు 'రెండు జెళ్ళ సీత' సినిమాలోని 'కొబ్బరి నీళ్ళా జలకాలాడి' పాటలో ఓ తమాషా పద్యం రాశారు. అది ఇలా ఉంటుంది.

మాగాయే మహా పచ్చడి
పెరుగేస్తే మహత్తరి
అది వేస్తే అడ్డ విస్తరి
మానిన్యామహా సుందరి

*మ్యూజికాలజిస్ట్ 'రాజా'*
*హైదరాబాదు*

ఎస్వీకృష్ణారెడ్డి గారి మొదటి సినిమా గురించిన వ్యాసం బావుంది. ఏ వ్యక్తికైనా, ఒక సంస్థకైనా ఒక పనిచెయ్యాలన్న తపన, ఆ కోరికలోని తీవ్రత, పట్టుదల నిలదొక్కుకునే వరకు వారు జరిపే పోరాటం, ఎదగడానికి చేసే కృషి, ఆ అనుభవాలను చదువుతున్నప్పుడు వారి ప్రతి అనుభవం కొత్త తరాలకి ఒక పాఠం అనిపిస్తుంది. ఇక కౌముది కవరు పేజీ మీద వచ్చే కవితలు మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆ భావుకతను గురించి వ్రాయడానికి ఎన్ని వాక్యాలైనా చాలవు. మీకు అభినందనలు

*అరుణశర్మ నిమ్మగడ్డ,*
*సిడ్నీ, ఆస్ట్రేలియా*

I really enjoyed reading Kaumudi latest issue with articles on my Father. Thank you very much.It would be nice if you can write an article yourself and also get one from Velcheru Narayana Rao garu (from Wisconsin) who is a very good literary friend of my Father for future issues.

***DR.Murthy ,***
***UK***

Thank you very much for sending July issue of "KOUMUDI".

I am compelled to post my views immediately after reading your editorial and seeing the videos. They are inspiring and also heart touching. You exhibited a different dimension this month, while presenting editorial from human angle. It is not an exaggeration to say that you are growing from Vamana to Vishwa Roopa Vishnu.

With best of my regards.

***P.S.Narayana.***

***Hyderabad***

జూలై నెల కౌముది చాలా బాగుంది. సూర్యదేవర గారి అనుభవాలు హైలైట్. మీ బిజీ జీవితంలో కూడా ఇంత ఉత్తమ సాహిత్య పత్రికని నిర్వహిస్తున్నందుకు అభినందనలు. తిలక్ గారి గురించి చదివితే ‘ఒక ప్రసిద్ధ సాహితీ వేత్త వ్యక్తిగతంగా ఇంత పసివారా? ‘ అనిపించింది. లౌక్యులు చాలా సుఖంగా ఉంటారు. కానీ ఏమీ ఎవరికీ మిగిల్చిపోరు ఆస్తులు తప్ప. తిలక్ గారి లాంటి మహానుభావులు ప్రపంచానికి ఎనలేని సంపద ఇచ్చి వెళ్తారు. అదే ఆశ్చర్యం.

*జలంధర*

*చెన్నై*

I have read second time the article written by sir Kolakaluri Ennach about his childhood days, and how he suffered

to come up in life and his hunger , poverty,lonlienss etc he narrated very superbly and shaken by the facts of life,he had undergone the tyranny just because he had born in a poor untouchable family. No body can swipe of his tears earlier he had, however we can share our sympathy because the situation at that time was totally different and that of now. Anyhow, I appreciate him for his boldness and his success in life is an eye opener to all of us. I would prefer to read such articles in your e magazine. As usual your Agraharam Kadhalu steal the show.

***S Muralikrishna***

I felt very happy to see the REVIEW on my poetry book MANISHI JAADA.

5 reviews were published till now, but no one has touched my heart which was mingled with my service activities.

KOUMUDI not only reviewed my book in great manner, but also touched my HEART.

Thank you very much once again sir.

***M.V.Rami Reddy***

***Hyderabad***

జూలై నెల కౌముది చదివాను. చాలా బాగుంది. ముఖ్యంగా కథలు అన్ని ఈ సారి మెచ్చుకోదగ్గవిగా ఉన్నాయి. అరుణ నిష్టల గారి కథ ‘స్వీకారం‘లో సుశీల గారి ‘అడుగుజాడలు‘ లో సమకాలీన సమస్యలని బాగా చూపించారు. ఇక ‘గడియారం‘ సంగతి సరేసరి..ఆఖరున ఏం జరుగుతుందో తెలియలేదు. మిగిలిన శీర్షికలు డొక్కా గారి వర్క్ ఫ్రమ్ హోమ్ రాత్రి నిద్రపట్టకపోతే చదివాను. రాత్రంతా నవ్వుతూనే ఉన్నాను. ఫణికుమార్ గారికి అభినందనలు.

*మంథా భానుమతి , హైదరాబాదు*

మీరు ప్రచురించే 'కౌముది' వచ్చిన వెంటనే చూసేది రాజా గారి 'ఆ పాత పాట మధురం'. క్రిందటి సంచిక చూశాక వారికి ఇ మెయిల్ ఇచ్చాను. సమాధానం లేదు. బహుశా బిజీగా ఉంటారనుకుంటాను. ఈ సారి ముందుగా కనిపించింది - తిలక్ జ్ఞాపకాలు. వెంటనే డా.మూర్తి గారికి సమాచారం అందించాను. ఆ తర్వాత మీ సంపాదకీయం చదివాను. అందులో మీరు డా.మూర్తి గారిని కాంటాక్ట్ చేసినట్లు చదివాను.

శ్రీశ్రీ గారి తిలక్ నివాళి బాగుంది.

యాత్రా స్పెషల్ కూడా బావుంటోంది. నేను మా రంగరాయ మెడికల్ కాలేజీ 50 ఏళ్ళ వార్షికోత్సవానికి వెళ్ళాను 2 ఏళ్ళ క్రితం. ఆ విషయాలు జ్ఞాపకమొచ్చాయి.

*అప్పారావు నాగభైరు*

*ప్లిమత్, యు.కె.*

Gone thru ur editorial of July issue.Editors generally try to enlighten the readersa with their writings.But u r a bad editor.Tears rolled from our cheeks when v witnessed the vedio clippings.Hats off.

***Ananda Rao Patnaik , Orissa***

జలంధర గారు వ్రాసిన వ్యాసాల పుస్తకం 'కౌముది' గ్రంథాలయంలో చదివాను. స్త్రీ విశ్వరూపం కనిపించింది. ఒక్కొక్క పాత్రను ఆమె వర్ణించిన తీరు అద్భుతం. ఆ వ్యాసాలుచదివి జీవితం పట్ల అవగాహన పెరిగింది. స్త్రీ పట్ల ఆరాధనా భావం మొగ్గతొడిగింది. చదవడం అంటే జీవితాన్ని చదివిన వారితో సహవాసం అనిపించింది.

జలంధర గారు విశ్లేషించిన 'గీతాదేవి' ని ఎన్ని సార్లు చదివానో... ఎలాంటి పుస్తకాలు చదివే అలవాటు లేని నేను హైదరాబాదుకి వెళ్ళి విశాలాంధ్ర బుక్ హౌస్ లో 'హిమజ్వాల ' కొన్నాను. తెలుగు వాడు గర్వించదగ్గ పుస్తకాన్ని అర్థం చేసుకుంటున్నాను అంటే అది జలంధర గారి చలవే.! అసామాన్యంగా తయారు చేసిన ఈ వెబ్ సైట్‌కి సర్వదా కృతజ్ఞుడ్ని. ఎంతమందికో ఈ సైట్‌ని రిఫర్ చేశాను

*నడిమింటి నరసింహ మూర్తి*

*బెంగుళూరు.*

శ్రీధర్ గారి రసరేఖలు పద్యాలు ఒకనాటి కృష్ణశాస్త్రి, బసవరాజు అప్పారావు గారి లాంటి కవుల భావగీతాలని జ్ఞప్తికి తెస్తున్నాయి. ఒక థీమ్ ప్రకారం పద్యసరళి నడవడం కూడా బావుంది. వీటిని కూడా పుస్తక రూపంలో 'కౌముది' గ్రంథాలయంలో చేర్చండి. అన్నీ ఒకేసారి చదవడానికి బావుంటుంది.

*పువ్వాడ రాజశేఖర్*

*పోర్ట్‌లాండ్*

ఈ నెల కౌముది నుంచీ ఉత్తమ రచనలని ఎన్నుకోండి అంటే రెండింటిని ఎన్నుకుంటాను. ఒకటి వేటూరి గారి అనగనగా మంచి కథ, రెండోది వేదుల సుభద్రగారి అగ్రహారం కథ ' 'తీరెను కోరిక..'. వేటూరి గారిలాంటి పాండితీప్రకర్షుల కలం నుంచి అంత అద్భుతమైన కథ రావడం గమనించదగ్గ విషయమే. ఐతే సుభద్రగారి లాంటి కొత్త రచయిత్రి కలం నుంచి మనసుల్ని మెలిదిప్పిన 'తీరెను కోరిక' లాంటి కథలు రావడం మాత్రం అత్యద్భుతం. ఎంత చిన్న విషయం..ఎంత చక్కటి చిత్రీకరణ..! పద్మావతమ్మ గారి లాగా ఎంతమంది మహిళలు అతిస్వల్పమైన కోరికలు సైతం తీర్చుకోలేక మిగిలిపోతున్నారో? ఈ కథ చదువుతున్నంత సేపూ కరుణరసాత్మకమైన దృశ్యకావ్యాన్ని చూస్తున్నట్లుంది. పిచ్చి తల్లి పద్మావతమ్మ కళ్ళముందు కదిలి కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లచేసింది. వ్రాసిన రచయిత్రికీ ప్రచురించిన మీకూ వేనవేల అభినందనలు..!

*మువ్వా రాధా కుమారి*

*ఫ్లోరిడా*

పిడికెడంత గుండెలో ఆకాశమంత ఊహా ప్రపంచం అన్నట్లుగా ఒకటి రెండు పేజీల్లో శ్యామలాదేవి దశిక గారు వ్రాసున్న అమెరికా ఇల్లాలి ముచ్చట్లు కాలక్షేపానికే గాక ఆలోచనకు పదును పెట్టేవిగా కూడా ఉంటున్నాయి.

*ఎం.వి. సత్యవాణి*

*న్యూఢిల్లీ*

ఈ నెల టేకిట్ ఈజీ అంత ఈజీగా ఏమీ కనిపించలేదు. ఇంటినుంచి పనిచేసే అమెరికా వాసుల కష్టాలు ఇన్నా అనిపించింది..! హాయిగా మా విశాఖపట్నం మున్సిపాలిటీ లో ఐతే ఇలాంటి కష్టలేమీ ఉండవు. ఆఫీసే మాకు సొంత ఇల్లులా ఉంటుంది..!

*సన్నిధానం రామమూర్తి*

*విశాఖపట్నం*

శ్రీనివాస ఫణికుమార్ గారు ఏ అంశమ్మీద ఫీచర్ రాసినా కడుపుబ్బ నవ్విస్తారు. అయన కథని విస్తరించే విధానంలో మంచి పట్టు ఉంది. అదే హాస్యాన్ని పండిస్తుంది. మళ్ళీ నెల కోసం వారి టేకిట్ ఈజీ కోసం ఎదురుచూస్తుంటాము.

*కొత్తపల్లి పాపారావు చౌదరి*

*చెన్నై*

ఈ నెల హైలైట్ 'లైఫ్ వితవుట్ కాంతారావ్!'. నేను చదివి ఎంతసేపు నవ్వుకున్నానో, ఇంకా ఎంతమందితో చెప్పి చదివించానో లెక్కలేదు..! హేట్సాఫ్ టు రమణి గారు..! హైదరాబాదులో టిపికల్ కారు డ్రైవర్ బిహేవియర్‌ని అద్దంలో చూపించారు..

*ఎస్. మహర్షి*

*అబు దుబాయ్*

లైఫ్ వితవుట్ కాంతారావ్ అబి చూడగానే సినిమా నటులు స్వర్గీయ కాంతారావు గారి గురించిన వ్యాసమేమో అనుకున్నాను. కానీ పూర్తిగా చదివాక నా ఊహ తప్పు ఐనా ఏమ్రాత్రం నిరాశపడలేదు.. అనుకున్నదానికంటే పదింతలు ఆహ్లాదాన్ని అందించింది ఈ నెల కాలం దాటని కబుర్లు.. ఈ నెల వారీ శీర్షికలన్నీ మళ్ళీ నెల ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూసేలా చేస్తున్నాయి. మీ ఎంపికని అభినందించి తీరాలి.

*బిక్కవోలు సుబ్బలక్ష్మి*

*విజయవాడ*

ఈ నెల లలిత గారు వ్రాసిన 'మా మంచి టీచర్లు' మా మనసుల్ని కదిలించింది. ఎంతమంది టీచర్లు..ఎన్ని త్యాగాలు.. ఎన్ని జీవితాలకి వెలుగులు..! గురు సాక్షాత్ పర్రబహ్మ..!!

*జంపని కిరణ్‌కుమార్*

*లాంగ్ బీచ్, కాలిఫోర్నియా*

ఈశ్వర్ గారి సితార-సినీతార లో పోస్టర్స్ చూస్తుంటే మా పల్లెటూరి టూరింగ్ టాకీస్ గోడలు గుర్తొస్తున్నాయి...! అన్నీ అప్పటి రోజుల్లో మా వూరి గోడల్ని అలంకరించినవే.. సో నొస్టాల్జిక్!

*రామభద్రయ్య ఆర్.వి.ఆర్*

*సింగపూర్*

ఈ నెల చిత్ర కదంబంలో 'తేనె మనసులు' విశేషాలు బావున్నాయి. చాలా విషయాలు కొత్తగా తెలుసుకున్నాము.

*రమణమూర్తి పెద్దాడ*

*చికాగో*

ఆ పాత పాట మధురంలో మీరు కొత్తగా ప్రవేశపెట్టిన వీడియోలింక్స్ చాలా ఉపయోగంగా వుంటున్నాయి. పాఠకుల సౌకర్యానికి పెద్దపీట వేస్తున్న మీ సంపాదక వర్గానికి అభివందనాలు.

*మంగళగిరి కుసుమ కుమారి*

*మినియాపోలిస్*

ఈ నెల ప్రచురించిన అనగనగా మంచి కథ కేవలం 'మంచి కథే' కాదు. మరపురాని కథ కూడా. వేటూరి గారి పాండిత్యం ప్రతి వాక్యంలోనూ కదను తొక్కింది. ఒక్కోచోట కవిత్వం మత్తులో పడి కథాగమనాన్ని మరచిపోతామేమో కానీ కథంతా పూర్తయ్యాక ఒక అద్భుతమైన అనుభూతికి లోనౌతాం..! అందుకే వేటూరి మహాకవి, మహా రచయిత కూడా..!

*ఎన్.కె.ఎస్. శ్రీనివాసాచార్యులు,*

*గుడివాడ*

సూర్యదేవర రామ్ మోహన్ రావు గారి కొత్త ఫీచర్ చాలా నచ్చింది. చాలా నేపథ్యకథనాలు తెలుసుకునే వీలు కల్పిస్తున్నారు. ధన్యవాదాలు..!

*పురాణం కాశీ విశ్వనాథ్, వేన్ స్టేట్ యూనివర్సిటీ,*

*డిట్రాయిట్.*

ఈ నెల ప్రత్యేకం నిజంగా ప్రత్యేకమే..! మా చిరకాల అభిమాన కవి, రచయిత, 'తిలక్' గారి గురించి ఇంతకు ముందు ఎక్కడా చదవని విశేషాలు మా ముందుకి తెచ్చారు. వారు కుమారుడు, సోదరుడి వ్యాసాలతో బాటు ఆయన అమృతం కురిసిన రాత్రి గురించి అద్దేపల్లి గారి సమగ్రవ్యాసం కూడా ఎంతో విశ్లేషణత్మకంగా ఉంది. ఆ పుస్తకంలో ఇంతవరకూ చూడని కొత్త కోణాలెన్నింటినో చూపించిందీ వ్యాసం..

*చెన్నూరి లక్ష్మీ ప్రసన్న*

*రాజమండ్రి*

♣ ♣ ♣